# చింతపల్లి డిగ్రీ కళాశాలలో స్వీయ రక్షణ శిక్షణా తరగతులు.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 31:**-చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెల్ఫ్ డిఫెన్స్ కోఫ్ కాన్ కరాటే శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. ఈ శిక్షణా తరగతులు పీఎం ఉష అనుబంధంగా, ఇంటర్నేషనల్ కోపు కాన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ మరియు ఎగ్జామినర్ బాకూరు పాండురాజు, కే. లంబన్న, ఏ. రామారావు, కే సురేష్ బ్లాక్ బెల్ట్ సాధించిన వారిఆధ్వర్యంలో45 రోజులపాటు సర్టిఫికెట్ కోర్సుతో నేర్పించబడతాయన్నారు. ఈ సదవకాశాన్ని ప్రత్యేకంగా విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని పిఎం ఉష కో ఆర్డినేటర్ డాక్టర్ రమణ, కన్వీనర్ పావని, పిడి కీముదు శివరాం కుమార్, నాగేశ్వరరావు కోరారు. కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# కాసులకు కనెక్షన్లు..విద్యుత్ శాఖ అక్రమాలకు అడ్డేలేదు!

- పైసలీయందే పనులు చేయరు..ప్రతి పనికి రేటుకట్టి వసూళ్లు!
- మునిసిపల్ ఆక్యుపెన్సీ(ఓసీ)లు లేకుండా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు!
- ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు రూ.లక్షల్లో వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు!
- ఏపీడీపీసీఎల్ ఏఈలు, డీఈలు, ఏడీఈలపై అవినీతి మరకలు!
- దీనిపై విజిలెన్స్, ఏసిబి, సిబిసిఐడిలతో విచారణకు స్థానికులు డిమాండ్!

**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 31 :** కాసులిస్తే నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్లు జారీ చేస్తూ కొంతమంది ఏఈలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. తక్కువ లోడ్లతో కొత్త కనెక్షన్లు జారీ చేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీడీపీసీఎల్) నిబంధనల ప్రకారం 20 కిలోవాట్ల లోడ్‌కు మించి విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలంటే ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనలు వదిలేసి.. తక్కువ లోడ్ చూపిస్తూ.. బహుళ అంతస్తుల భవనాలకు విద్యుత్ కనెక్షన్ల జారీ చేసినవి కోకొల్లలున్నాయి. కాసులిస్తే నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్లు జారీ చేస్తూ కొంతమంది ఏఈలు, డిఈలు, ఏడిఈలు భారీ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, విద్యుత్‌శాఖకు డీడీ రూపంలో డబ్బులు చెల్లించే వాటిలో అవకతవకలు అధికంగా జరుగుతున్నాయని ఏపీడిపిసిఎల్ ఉద్యోగుల విశ్వసనీయ సమాచారం. గోపాలపట్నం, కొత్తపాలెం, చంద్ర నగర్, సంతోష్ నగర్, డిడినగర్, భగత్ సింగ్ నగర్, ఎల్లపువానిపాలెం, విరాట్‌నగర్, శ్రీనివాస్‌నగర్, సింహాచలం, అడవివరం, సింహపురి లేఔట్, వేపగుంట, నాయుడుతోట, వెంకటాపురం, పవర్ ఆఫీస్ వంటి ప్రాంతాల్లో కొంతమంది ఏఈలు లోడ్ తగ్గించి విద్యుత్ కనెక్షన్లు జారీ చేస్తున్నారని, 5 కిలోవాట్ల లోడ్ సామర్థ్యం స్థానంలో 2 కిలోవాట్లుగా పేర్కొంటూ కనెక్షన్లు జారీచేస్తున్నారని, ఆయా ప్రాంతాల్లో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లపై అదనపు లోడ్ పడుతోందని డిస్కం నిధులతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేషన్లు వేస్తున్నారు. పలు ప్రాంతాల్లో కొత్తగా నిర్మించే భవనాలను ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ లేకుండా విద్యుత్ కనెక్షన్లు జారీచేయడంతో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లపై ఓవర్‌లోడ్ పడి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయనే ఆరోపణలున్నాయి.

విద్యుత్ శాఖలో కొంత మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వసూళ్లకు అడ్డూ అదుపులేకుండా పోయింది. ఎవరి స్థాయిలో వారు అందినకాడికి దోచుకుంటున్నారు. నూతనంగా ఇల్లు నిర్మించే వారు కనెక్షన్ తీసుకోవాలంటే కనీసం రూ.10 వేలు ముట్టచెప్పాలిందే. ఇక ట్రాన్స్ఫార్మర్ కావాలంటే సుమారు రూ.50 వేల నుంచి రూ. లక్షల్లో తాంబూలం ఇచ్చుకోవాలి. కనెక్షన్‌కు దరఖాస్తూ అనంతరం ఎస్టిమేషన్ మొదలుకుని విద్యుత్ సామగ్రి అందించడం, లైన్‌లాగడం ఇలా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వరకు పైసలు ఇచ్చుకోవాల్సిందే. లైన్ మార్చాలన్నా, స్తంభాల మార్పు ఇలా ప్రతి పనికి పైసలివ్వందే పనులు జరగడం లేదు. ఎవరు ఎక్కువ సొమ్ము ముట్టచెబితే వారికి సంబంధించిన పనులకు ముందుగా ప్రాధాన్యం ఇస్తున్నారని, అందులో ఎలాంటి అడ్డంకులు, నిబంధనలు ఉన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా పనులు చేసేస్తున్నారు. ఇక డబ్బులు ఇవ్వనివారి పరిస్థితి చెప్పనవసరం లేదు. వారి పనులు కోసం నిత్యం విద్యుత్ కార్యాలయాలు, అధికారులు, సిబ్బంది చుట్టూ ప్రదక్షిణలు తప్పడం లేదు. గోపాలపట్నం సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఉన్నత ఉద్యోగి అవినీతి అక్రమాలకు పేరుగాంచారు. పైసలు ఇవ్వందే ఫైల్‌పై సంతకం పెట్టరని, ఎవరైనా కార్యాలయానికి వస్తే వెంటనే పని చేయరు. పలుమార్లు తిప్పుకుంటాడని, ఆఖరికీ పనికోసం వచ్చిన వారితోనే ఇంత ఇస్తాం.. సార్! మా పని చేసి పెట్టండి అంటూ చెప్పేంతవరకు తీసుకువచ్చి, తాను అనుకున్న మొత్తం ముట్టగానే పనులు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మున్సిపల్ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ అంటే ఒక భవనం నిర్దిష్ట నిబంధనలకు అనుగుణంగా నిర్మించబడిరదని, నివాసానికి సురక్షితంగా ఉందని, నిర్ధారించడానికి స్థానిక మున్సిపల్ అధికారులు జారీ చేసే ఒక అధికారిక పత్రం. దీనినే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేదా "ఓసి" అని కూడా అంటారు. దీనిని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ గాని పట్టణ ప్రణాళిక విభాగం నుంచి బిల్డింగ్ నిర్మాణం కోసం తీసుకున్న అనుమతులు ప్రకారం భవనం నిర్మించారనే నిర్ధారణ చేసి, భవనం యొక్క నిర్మాణం ఆమోదించబడిన ప్రణాళికలకు అనుగుణంగా ఉందని, భద్రతా ప్రమాణాలు పాటించబడ్డాయని, నివాసానికి సురక్షితంగా ఉందని, నిర్ధారించి ఇష్యూ చేసిన ఓసి (ఆక్యుపెన్సీ సర్టిఫికేట్)లు లేకుండా ఎలక్ట్రికల్ ఉన్నతాధికారులు ఇష్టారీతిన ట్రాన్స్ఫార్మర్లను ఇష్యూ చేస్తున్నారనడానికి ఈ రెండు కళ్యాణమండపాలే ఉదాహరణగా నిలుస్తాయి.







జీవీఎంసీ 93వ వార్డు, గోపాలపట్నం పెట్రోల్ బంక్ నుంచి సింహాచలం వెళ్లే మార్గంలో సర్వే నెం.197/పార్టు, బిఏ.నెం.1086/2748/బి/జెడ్8/విఏఆర్/2024తో స్టిల్ట్ పార్కింగ్, గ్రౌండ్ మ్యారేజ్ హాల్, ఫస్ట్, సెకెండ్, థర్డ్ ఫ్లోర్లలో రెసిడెన్సియల్‌గా అనుమతులు తీసుకొని, రెసిడెన్సియల్ ఫ్లోర్లకు బదులగా ఫస్ట్, సెకెండ్, థర్డ్‌లో కూడా కళ్యాణమండపం, భోజనశాలగా మార్చేశారు. అలాగే సర్వేనెం.153/పార్టు, ప్లాట్ నెం.3, బిఏ.నెం.1086/0465/బి/జెడ్8/పిఏఎమ్/2024తో స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, సెకెండ్, థర్డ్, ఫోర్త్ ఫ్లోర్‌లో కమర్షియల్ షాపులు, హాల్స్, రూంలు కింద అనుమతులు తీసుకొని, బిల్డింగ్ మొత్తం బృందావనం ఫంక్షన్ హాల్ కింద మార్చారు..కాబట్టి..ఎట్టి పరిస్థితుల్లో బిల్డింగ్‌కు మున్సిపల్ ఆక్యుపెన్సీ (ఓసి) రాదు. మున్సిపల్ జీవో.119 ప్రకారం టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి తీసుకున్న అనుమతులు ప్రకారం బిల్డింగ్ కట్టకపోతే మున్సిపల్ ఆక్యుపెన్సీ రాదు. బిల్డింగ్ పూరైయి 30 రోజుల్లో ఆక్యుపెన్సీకి దరఖాస్తు చేసుకోవాలి. మున్సిపల్ ఆక్యుపెన్సీ లేకుండా శానిటేషన్, మంచినీరు, విద్యుత్ అనుమతులు ఇవ్వకూడదు. అక్షయ్ ఫంక్షన్ హాల్, బృందావనం ఫంక్షన్ హాలు రెండిరటికి మున్సిపల్ ఆక్యుపెన్సీ లేకుండానే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అమర్చడానికి లక్షల్లో విద్యుత్ అధికారులు ముడుపులు తీసుకొని నిబంధనలకు వ్యతిరేకంగా విద్యుత్ కనక్షన్లు ఇవ్వడమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

93వ వార్డు, విరాట్ నగర్ బస్ స్టాప్ బ్యాక్ సైడ్ అక్షయ ఫంక్షన్ హాల్ నిర్మించిన ట్రాన్స్ఫార్మర్ సింహాచలం నుంచి గోపాలపట్నం పెట్రోల్ బంక్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నది. రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్తో రాత్రివేళ రోడ్డు గుండా వెళ్లే భారీ వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ వరహాల లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలానికి విచ్చేసే, కేంద్ర మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, విఐపిలు, వివిఐపిలకు రాకపోకలకు ప్రధాన రహదారి కావడం, నిత్యం వాహనాలు, ప్రయాణికుల రద్దీగా ఉండటంతో ఆ రహదారి పక్కనే ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకర పరిస్థితిలో ఉంది. రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్తో రాత్రివేళ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నది. విద్యుత్ స్తంభానికి బిగించిన ట్రాన్స్ఫార్మర్ భూమి నుంచి తక్కువ ఎత్తులో ఉండడంతో జనావాసులకు, పశువులకు సైతం ప్రమాదం పొంచి ఉన్నదని విరాట్ నగర్ గ్రామస్తులు, ప్రయాణికులు పేర్కొన్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఇక్కడినుంచి తొలగించి, కళ్యాణ మండపం స్థలంలోకి మార్చాలని స్థానికులు కోరుతున్నారు. రెండు ఫంక్షన్ హాలులకు బిగించిన ట్రాన్స్ఫార్మర్లు మునిసిపల్ మరియు పట్టణ ప్రణాళిక విభాగం ఆక్యుపెన్సి లేకుండా విద్యుత్ సరఫరా ఎలా కేటాయిస్తారో.. చెప్పాలని, ఈ వ్యవహారం మొత్తం విజిలెన్స్, అవినీతి నిరోధిక శాఖ, (ఏసిబి), సిబిసిఐడి ఉన్నతాధికారులతో దర్యాప్తు చేయించి, మున్సిపల్ ఆక్యుపెన్సీ లేకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లను తొలిగించాలని పలువురు కోరుతున్నారు.

# బంగారు కుటుంబాలను మార్గదర్శిలతో నూరు శాతం అనుసంధానం చేస్తాం



జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూలై 31 :** ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాలను మార్గదర్శిలతో నూరు శాతం మ్యాపింగ్ చేయ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. గురువారం సా యంత్రం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కె. విజయానంద్ అన్నదాత సుఖీభవ, స్వర్ణాంధ్ర %ూ%4 ఫౌండేషన్ మరియు నీటి వనరుల మరమ్మత్తులు, పునరుద్ధరణ ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటిపి ద్వారా బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ బంగారు కుటుం బాలను దత్తత చేసుకునే విషయంలో ఎవరినీ వత్తిడి చేయవద్దని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుం బాలను దత్తత ఇవ్వాలన్నారు. ఆగస్టు 15 కల్లా నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు. ఆగస్టు 16న ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ప్రారం భించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం విషయంలో పలువురు జిల్లా కలెక్టర్ల సందేహాలను నివృత్తి పరిచారు.జిల్లా కలెక్టర్ కార్యాలయ విసి కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 2019 నుండి నేటివరకు ఎన్టీఆర్ భరోసా వితంతువు పింఛను మంజూరు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి జులై 31:**అనకాపల్లి జిల్లా పరిధిలో ఏప్రిల్ 2019 నుండి నేటివరకు ఎన్టీఆర్ భరోసా పింఛను పొందుతూ చనిపోయిన వారి భార్యలకు వితంతువు పించ ను మంజూరు చేయడం జరిగినది. అనకాపల్లి జిల్లాకి జూలై 2025 నెల నుండి కొత్తగా 4,596 మందికి వితంతు పింఛన్లు మరియు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో దయాలసిస్ చేయించుకుంటున్న 26 మందికి కలిపి రూ. 1.86 కోట్లులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు చేయడం జరిగింది.

ఈ కొత్త పింఛన్లతో పాటు, ఇప్పటికే పింఛన్లు పొందుతున్న 2,53,498 మందికి వివిధ సామా జిక భద్రతా పింఛన్ల రూపంలో రూ.107.04 కోట్లు విడుదల చేయడం జరిగింది. అనకాపల్లి జిల్లా మొత్తం మీద 2,58,120 లబ్దిదారులకు రూ. 108.91 కోట్లు విడుదల కావడం జరిగింది.

ఈ పింఛన్లను ఆగస్టు 1వ తేది ఉదయం 6.30 గంటలకు మీ ఇంటి వద్దకు గ్రామ/వార్డు సచివా లయ సిబ్బంది తీసుకుని వచ్చి పంపిణీ చేస్తారు. ఏదైనా కారణంతో ఆ రోజు పింఛన్ పొంద లేని లబ్దిదారులకు ఆగస్టు 2వ తేదీ నాడు కూడా పంపిణీ కొనసాగుతుంది.

ఈ కార్యక్రమములో శాశనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికార్లు పాల్గొనడం జరుగు తుంది.కావున, పెన్షన్ లబ్దిదారులందరూ ఆగస్టు 1 మరియు 2 తేదీలలో తమ గ్రామా లలో అందుబాటులో ఉండవలసిందిగా కోరబడుతుంది.

# మహిళా రైతు బజార్ లో సందర్శించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్






**గాజువాక:పెన్ పవర్,జూలై 31** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజవర్గంలో ఉన్న మహిళా రైతుబజార్లను మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయినటువంటి స్వర్ణపుడి రాంబాయి సందర్శించారు. గాజువాక మహిళా రైతుబజారు మరియు స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ లో గల మహిళా రైతు బజార్ ను సందర్శించారు ఈ కార్యక్రమంలో రైతులకు వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు .ప్రతి ఒక్క షాపుకెళ్లి సమస్యలను అడిగి మహిళా రైతుబజార్లో సదుపాయాల గురించి మౌలిక వసతుల గురించి మాట్లాడారు. గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో రైతు బజార్లు ఇంకా మెరుగుపడతాయని స్వర్ణపుడి రాంబాయి అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు 66 వార్డు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ , మైనార్టీ సెల్ నాయకుడు ఆన్సర్ వల్లి , సాయిరాం ,78వ వార్డు ఇన్చార్జి దీప్తి , కొనగంటి లెనిన్ బాబు , మోతి , గుమ్మడి నరేంద్ర కుమార్ ,అర్గుల మణికుమార్ ,స్వర్ణపుడి సత్యనారాయణ , వంశీ తదితరులు పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ ఆలోచన ఫలితంగా మారుతున్న అల్లూరి జిల్లా రూపురేఖలు





- గంగులయ్య నాయకత్వం లో జనసేన పార్టీ మరింత పటిష్టం
- అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31:** జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత అల్లూరి సీతారామరాజు జిల్లాను రెండు సార్లు పర్యటించారని, ఇప్పటివరకు అలా పర్యటించిన ఏకైక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రమేనని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. గురువారం అనకాపల్లిలో ఎమ్మెల్సీ నాగబాబు సారధ్యంలో జరిగిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు."ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం కావడం నిజంగా అదృష్టకరం" అని అన్నారు. ఆయన పరిపాలన వల్ల అల్లూరి జిల్లాలో పలు సమస్యలు పరిష్కార మార్గం పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గూడెం కొత్త వీధి మండలంలోని చీడి గొంది గ్రామం పూర్తిగా రహదారి లేని గ్రామమని, ఇప్పుడది మంచి రహదారితో మెరుగైన వసతులు పొందిందని చెప్పారు. "ఆ గ్రామ ప్రజలు పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు" అని వివరించారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి పాడేరు నియోజకవర్గంలో గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్థానికంగా పార్టీ పరిస్థితి బలంగా ఉందని, ఈ దిశగా ఇన్చార్జ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కృషిని కొనియాడారు.పార్టీ బలోపేతానికి ఇంచార్జి గంగులయ్య యొక్క కృషి మరువలేనిదని, ఆయన లేకపోతే పాడేరు ప్రాంతంలో జనసేన బలహీనపడేదని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థాయిలో పోటీకి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు."మీ సారథ్యంలో మాకు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి" అంటూ ఎమ్మెల్సీ నాగబాబును కోరారు. పాడేరు నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జికెవిని మండలం నుండి జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలు, కొయ్యం ఇమ్మానియేల్,పోత్తూరు విష్ణుమూర్తి, చింతపల్లి మండలం నుండి సుర్ల వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: లైన్మెన్ పూజారి నారాయణమూర్తి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31:** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా సౌర విద్యుత్‌ను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రింతాడ గ్రామంలోని గృహ విద్యుత్ కనెక్షన్ కలిగిన స్లాబ్ ఇళ్లను కలిగి ఉన్న ఎస్టీ కుటుంబాల వద్దకు వెళ్లి లైన్మెన్ పూజారి నారాయణమూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇళ్ల పైభాగంలో సౌర విద్యుత్ పలకల ఏర్పాటుకు లబ్ధిదారుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ఇంటి విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవడానికి వినియోగించుకోవాలని, స్వయంపూర్ణత సాధించాలనే సూచనలు లైన్మెన్ పూజారి నారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో రింతాడ ఉపసర్పంచ్ శ్రీ సోమేశ్ కుమార్, సహాయక లైన్మెన్లు నాగేశ్వరరావు, దాసు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను గృహ విద్యుత్ కనెక్షన్ కలిగిన ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## బ్యాంకుల భద్రతపై సమీక్ష సమావేశంనేర నివారణే ప్రథమ లక్ష్యం

- అలూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 31:** జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలని, నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల భద్రతా ప్రమాణాలపై ఈ సమీక్షలో అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న బ్యాంకింగ్ నేరాల ఉదాహరణలు చూపిస్తూ, వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు, అలారంలు, సెక్యూరిటీ గార్డులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో బ్యాంకులకు వెంటనే అలర్టు అందేలా సాంకేతిక భద్రత వ్యవస్థలు అభివృద్ధి చేయాలన్నారు.సైబర్ నేరాల పెరుగుతున్న దృష్ట్యా ఖాతాదారులను అప్రమత్తం చేయడం చాలా అవసరమని ఎస్పీ స్పష్టంచేశారు. ముఖ్యంగా పెద్ద మొత్తంలో లావాదేవీలు జరిపే ఖాతాదారులకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధార, వేలిముద్ర ఆధారిత మినీ ఏటీఎంలలో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించాలని, అలాగే ఓటీపీ మోసాలు, ఎపికె ఫైల్ మోసాలు, డిజిటల్ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలపై ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని బ్యాంకు అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దర్,అడిషనల్ ఎస్పీ కే. ధీరజ్, ఇతర పోలీసు అధికారులు మరియు బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## 1వ జోన్ లో బహిరంగ వేలం .

**వబిమిలి, పెన్ పవర్, జూలై 31 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 1వ జోన్ పరిధిలోని కొత్తగా నిర్మించిన వాణిజ్య సముదా యమునందలి గల 3 షాపు రూములకు ఆగష్టు 06 ఉదయం 11 గంటలకు 1వ జోన్ (భీమిలి) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వ హించబడునని జోనల్ కమిషనర్ ఇప్పినా యుడు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.మహా విశాఖ నగర పాలక సంస్థ, భీమిలి, జోన్-1 పరిధిలోని వార్డు నెం.1, సంతపేట సచివాలయం లో కొత్తగా నిర్మించిన వాణిజ్య సముదాయమునందలి గల 3 షాపు రూము లకు తేది 06.08.2025 (బుధవారం) ఉదయం 11.00 లకు 1వ జోనల్ కార్యాలయ ము, భీమిలి నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. వార్డు నెం.01 సంతపేట సచివాలయం లో కొత్తగా నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాపు రూము నెం.2(ఎస్.సి), 4,5(జనరల్) లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 1వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలం పాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురా వాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవ లసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-1, భీమిలి కార్యాలయము పని దినము లలో పర్యవేక్షకు లను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## 5 వ జోన్ లో బహిరంగ వేలం .

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూలై 31 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపా లు, రోడ్ సైడ్ మార్కెట్లకు ఆగష్టు 28 ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించ బడునని జోనల్ కమిషనర్ బి.రాము గురువా రం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది 28.08.2025 (గురువారం) ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహి రంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,23,24,46, 47,48,51, 52,55,56,57,58, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1,2,3 మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 మరియు సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.02 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు.కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## జీవో నెంబర్ 3 రద్దు తో గిరిజన యువతలో నిరాశ

నాగబాబు దృష్టికి తీసుకువెళ్లిన డాక్టర్ వంపూరు గంగులయ్య



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 31:** జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రూరల్ జిల్లాల సమావేశాల శ్రేణిలో భాగంగా గురువారం అనకాపల్లి జిల్లా సత్య గ్రాండ్ మీటింగ్ హాల్‌లో విశాఖపట్నం రూరల్ నియోజకవర్గాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశంలో పార్టీ నిర్మాణం, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, మిత్రపక్షాలతో సమన్వయం, ఇటీవల కేటాయించిన నామినేటెడ్ పదవులపై కార్యకర్తల అభిప్రాయాలను విన్న నాగబాబు, వారికి అవసరమైన అవగాహన కల్పిస్తూ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం నుంచి జనసేన ఇంచార్జి డాక్టర్ గంగులయ్య మాట్లాడుతూ, "గతంలో గిరిజన ప్రాంతాలలో ఉద్యోగాలకు జీవో నం. 3 అమలులో ఉండేది. అయితే ప్రస్తుతం ఆ జీవో లేకపోవడం వల్ల అక్కడి యువత తీవ్ర నిరాశలో ఉన్నారు," అని పేర్కొన్నారు. ఈ అంశంపై పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివరణ ఇచ్చామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి సమస్యకు పరిష్కార మార్గాలు సూచించేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ గంగులయ్య కోరారు.అంతకుముందు డాక్టర్ గంగులయ్య ఎమ్మెల్సీ నాగబాబుకి దుశ్శలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో పాడేరు నియోజకవర్గం నుంచి కొయ్యూరు, గూడెం, చింతపల్లి, జి.మాడుగుల తదితర ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ మండల నూతన కమిటీ సమావేశం విజయవంతం





- పార్టీలో అంకితభావంతో పని చేస్తే భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుంది
- వైసీపీ మండల అధ్యక్షుడు గిరిప్రసాద్,ఎంపీపీ బోయిన కుమారి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31:** వైఎస్సార్సీపీ పార్టీ మండల స్థాయి నూతన కమిటీకి పరిచయం కల్పించే కార్యక్రమం గురువారం గూడెం కొత్త వీధి మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పార్టీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, మండల పరిషత్ అధ్యక్షురాలు బోయిన కుమారి హర్షం వ్యక్తం చేశారు.సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, పార్టీ కార్యక్రమాలలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే, ప్రతిభ గల వారికి పార్టీ ఖచ్చితంగా సరైన సమయంలో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ 2029లో మన నాయకుడు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నదే మన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంఎంపీపీ లోతా దేముడు, జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, లక్కవరపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, ధారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు, లక్కవరపేట ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, రీమల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులు పీల బుజ్జి బాబు, చంటిబాబు, చందర్ రావు, మండల యువత అధ్యక్షులు కొర్ర బాబి, కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా, కమిటీని అభినందించిన ప్రతి ఒక్కరికి గిరిప్రసాద్ గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం..!

- అరుకు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమ్మెడ వెంకట పూర్ణిమ. మరియు మండల అధ్యక్షులు పాంగి అనిల్.







**పెన్ పవర్ హుకుంపేట జూలై 31** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు హుకుంపేట మండల పరిధిలో తీగల వలస మట్టు జోరు తడిగిరి గ్రామపంచాయతీలలో బాబు సూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమం తో పాటు గ్రామపంచాయతీ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి పాంగి నాగరాజు, హుకుంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాకారి వెంకట్రావు, అరకు నియోజకవర్గం మహిళ విభాగమ అధ్యక్షురాలు హుకుంపేట సర్పంచ్ సమిడ. వెంకట పూర్ణిమ, తడిగిరి ఎంపీటీసీ భీమలింగేష్, సర్పంచ్ సాంబా, మాజీ జెడ్పిటిసి కొర్ర.కాసులమ్మ కొంతిలి సర్పంచ్ రేగం రమేష్ సూకూరు ఎంపీటీసీ శ్రీమతి సింహాచలం ,మాజీ జిల్లా అగ్రికల్చర్ అడ్వైజర్ విశ్వస్ నాయకులు చెప్పాలి మహేష్ వండాలి. నాగేష్ గండేరి శ్రీను, మత్యలింగం, మండల ఉపాధ్యక్షులు చినేష్ గ్రామపంచాయతీ కమిటీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ వేర్ ఉద్యోగిని అరెస్ట్ చేసిన గోపాలపట్నం పోలీసులు

సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బాధితురాలని బెదిరింపులు



**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 31 :** విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ-2 మేరీ ప్రసాంతి మరియు ఏసీపీ వెస్ట్ ప్రుధ్వీతేజ ప్రత్యేక ఆదేశాలతో గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వి ప్రభాకర్ ఇచ్చిన వివరాల ప్రకారం ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిచ్చిన ఫిర్యాదు ఆధారంగా నిందితుడిని అరెస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, జోగంపేట గ్రామంకి చెందిన నిందితుడు సరమండ శ్రీనునవే నిందితుడు ప్రేమ పేరుతో బాధితురాలితో పరిచయం ఏర్పరచుకుని, వారిద్దరి మధ్య ఏర్పడిన సన్నిహిత సంబంధాలను ఆసరాగా చేసుకుని, ఫోటోలు మరియు వీడియోలు చిత్రీకరించాడు. అనంతరం వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి, డబ్బును డిమాండ్ చేసినట్లు వెల్లడైంది. భయంతో బాధితురాలు కొంత మొత్తంలో డబ్బును చెల్లించిన విషయం విచారణలో తెలిసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా, గౌరవనీయ న్యాయస్థానం అతడిని 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. ఇలాంటి మోసాలకు యువత, ముఖ్యంగా యువతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రేమ పేరుతో మాయచేసే వ్యక్తులపై నమ్మకంతో వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంచుకోవడం చాలా ప్రమాదకరమని పోలీస్ శాఖ ప్రజలకు హెచ్చరిస్తోంది. నిందితుడు ఒక అలవాటుపడ్డ నేరస్థుడిగా ఉండి, ఇదే తరహాలో మరొక యువతిని మోసం చేసిన కేసు విశాఖపట్నం 2 టౌన్ పోలీస్ స్టేషన్లో కూడా నమోదు అయిన విషయాన్ని తెలియజేశారు.

# పత్రికా ప్రతినిధులు కొందరు సాసిస్తారు జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారులు పాటిస్తారు










- అక్రమ నిర్మాణదారులకు అండగా కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం వారే,, వార్తాపత్రికలలో రాకుండా చూసుకుంటాం
- జోన్ 2 టౌన్ ప్లానింగ్ కథ వేరు
- భవననిర్మాణాలు చేపట్టాలంటే ప్రజాప్రతినిధులను అవసరం లేదు.వారి ప్రసన్నం చాలు
- 9 నుండి 13 వార్డుల అక్రమ అనధికార నిర్మాణదారులు వారినే సంప్రదిస్తారు అధికారుల"పన్నులు"కూడాఅందులోనే !

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 31:** జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులను కొందరు పత్రికా ప్రతినిధులు వారికి అనుకూలంగా మలుచుకుని అక్రమ అనధికార నిర్మాణదారులకు కొమ్ముకాస్తూ నిర్మాణదారులకు ధైర్యాన్నిస్తూ అన్ని తామే చూసుకుంటా మంటూ వారికి భరోసానిస్తూ అధికారులను కూడా శాసించే స్థాయికి వీరు వెళ్లారంటే నిర్మాణదారులకు వీరిచ్చే బరోసా ఎలాంటిదో మీకు అర్థమయ్యే ఉంటుంది.

వివరాల్లోకివెళ్ళితే జివీఎంసీజోన్ 2 పరిధిలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణాదారులు వీరిని సంప్రదిస్తే చాలు అన్ని వారే చూసుకుంటారంటూ నిర్మాణదారుల భయంతో కూడిన నమ్మకం.

ఒకప్పుడు నిర్మాణదారులు నిర్మాణాలు చేపట్టాలంటే జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించడం ప్లాన్ మతులు కోరడం అవసరం మేరకు ప్రజాప్రతినిధులను సంప్రదించడం జరిగేవి. ఇప్పుడు కథ మారింది నిర్మాణం చేపట్టాలంటే కొందరు పత్రికా ప్రతినిధులను సంప్రదిస్తే చాలు అన్ని వారే చేసుకుంటారు అనేది



నడుస్తున్న ట్రెండ్. వాటిలో గతంలో జరిగినవి కాకుండా ప్రస్తుతం నిర్మాణ దశలో 9 వ వార్డు సచివాలయం 30,10 వ వార్డు సచివాలయం 25, వివేకనంద నగర్ లో నిర్మాణం. 11 వ వార్డు సచివాలయం 18, బాలాజీ నగర్ లో నిర్మిస్తున్న నిర్మాణం,అనేక నిర్మాణాలు వీరి కనుసన్నలలోనే టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసే జరుగుతున్నాయి.

ఈ నిర్మాణాలపై కొందరు పత్రికలలో వార్తలు ప్రచురించినా అధికారులకు అన్నీ తెలుసు కాబట్టి చర్యలు తీసుకునే సమయంలో తూతూ మంత్రంగా చర్యలు చేపట్టడం పునర్నిర్మాణానికి అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణాలను తొలగించడం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా పై అధికారులు ఇట్లాంటి



ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టి నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్న అధికారులు పై, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై చర్యలు చేపట్టాలని. అనధికారికా నిర్మిస్తున్న నిర్మానుదారులపై చర్యలు చేపట్టాలని నిర్మాణ సమయంలో నిర్మాణదారులకు నష్టం వాటిల్లకుండా అధికారులు పర్యవేక్షించి అదనపు అంతస్తు నిర్మాణాలు అనధికార నిర్మాణాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# 5 వ రోజు బాబు సూరిటి- మోసం గ్యారంటీ

- 13 వ వార్డు వైసిపిఅధ్యక్షుడు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో 5 వ రోజు కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 31:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రీ జగన్మోహన్ రెడ్డి.ఆదేశాల మేరకు,విశాఖ జిల్లా అధ్యక్షులు,తూర్పు సమన్వయకర్త నాయకత్వం లో, జీవీఎంసీ 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలోఆరిలోవ 20,21 బూత్ శివ శంకర్ నగర్ లో బుధవారం బాబు సూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి, కూటమి ప్రభుత్వం చేసిన మోసం ప్రజలకు ఇచ్చిన హామీలను,మోసం చేసి అధికారంలోకి ఎలా వచ్చారొ, సూపర్ సిక్స్ హామీలలో ప్రజలను ఏ విధంగా మోసం చేశారు అని ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి తెలియజేశారు కార్యక్రమంలో వనము వరలక్ష్మి.సత్యాల సాగరిక, ఎస్ కె బేగం,దుర్గారావు,ప్రసంగి వాసు,పాండ్రంగి శ్రీను బంగార్రాజు,రాగోలు పోలరావు,అప్పలనాయుడు, వంకర బాబురావు,నాయుడు, సోడిశెట్టి కనకరాజు.లీలా కృష్ణ, సాయి,నాయుడు కొండమ్మ, మేరీ,దేవి, మరియు వైఎస్ఆర్ సిపి వివిధ అనుబంధ సంఘాలు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సుపరిపాలన తొలి అడుగు ప్రచారంలో ఏడాదిలో 80 శాతం హామీలు నెరవేర్చాం



భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్ జులై 31. :** ఏడాదిలోనే 80 శాతం హామీలు నెరవేర్చడ మనేది ఒక చరిత్రగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారంలో భాగంగా గురువారం భీమిలి మండలం టి. నగరపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలను కలుసుకున్నా రు. నియోజకవర్గానికి కొత్తగా 768 వితంతువు పెన్షన్లు మంజూరయ్యాయని.. ఇదేవిధంగా అర్హత గల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని చెప్పారు. 2014-19 లో మంత్రిగా, ఎమ్మెల్యేగా రూ. 4,700 కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశానని.. ఈసారి కూడా అందుకు ధీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నా రు. స్థానిక సమస్యలను పరిష్కరించేలా అన్ని చర్యలు తీసుకుంటానన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి. గాడు వెంకట ప్పడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్. రాజు, సరగడ అప్పారా వు, తమ్మిన సూరిబా బు, పొట్నూరి రాము, లక్ష్మణ్, గుడ్డాల ఎల్లయ్య, పోతిన సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన



**సింహాచలం, పెన్ పవర్, జూలై 31 :** శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు.

స్వర్ణ పుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అత్యంత వైభవంగా జరిగింది. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో





వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# రక్తదానం అన్నింటికన్నా గొప్పది:ఎమ్మెల్యే పల్లా





**గాజువాక: పెన్ పవర్ జూలై 31:**రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.యువత రక్తదానం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.పాత గాజువాకలో వెంకీ బాయ్స్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ ఫర్నిచర్స్ అధినేత తిరిమిరెడ్డి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అనేక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమని అన్నారు.రక్తదాన%శీ% చేయడం అనేది మరొకరికి పునర్జన్మనిచ్చినట్టే అవుతుంది అన్నారు.అనంతరం ఎమ్మెల్యేను భారీ గజమాలతో సత్కరించారు.ఎన్టీఆర్,వందే భారత్,అమ్మ బ్లడ్ బ్యాంక్ సంస్థలు యువత నుంచి రక్తాన్ని సేకరించాయి.సుమారు 500 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు . 67వ వార్డు.పల్లా శ్రీనివాస్,. 70,వార్డు టిడిపి అధ్యక్షుడు చట్టి గోపి,బీజేపీ నేత దేనంకొండ కృష్ణంరాజు,70. వార్డ్ కార్పొరేటర్ చందు బుల్లెట్ శీను, వినోద్ బాలు ,చందు గౌడ్ ,చరణ్ యువత. పాల్గొన్నారు

# వృద్ధాప్యంలో తలిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

- అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 31:** వృద్ధాప్యంలో తలిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉందని అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్ అన్నారు. విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు మరియు వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తలిదండ్రులు సంపాదించిన ఆస్తులను తీసుకుని వదిలేయడం జీవనాధారం లేకుండా చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు.పట్టణ ప్రాంతాలలో జీవనం లేక పిల్లలు పట్టించుకోక పోవడం వలన యాచన చేస్తున్న దృశ్యాలను పట్టణాల్లో చూస్తున్నామని చెప్పారు. సమాజంలో సీనియర్ సిటిజన్లను కాపాడ వలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వృద్ధులైన తలిదండ్రులు కనీస అవసరాలు భోజన వసతి వైద్య సహాయం అందించే బాధ్యత కన్న పిల్లలపైనే ఉందని స్పష్టం చేసారు. సీనియర్ సిటిజన్ల రక్షణపై అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత మాట్లాడుతూ విద్యా సంస్థల్లో తలిదండ్రులు, వృద్ధుల సంరక్షణపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.విభిన్న ప్రతిభా వంతులు హిజ్రాలు మరియు వయోవృద్దుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె.కవిత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వృద్ధుల సంరక్షణ పై కళాజాతలతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు.ప్రధాన మంత్రి వయో వందన యోజన పథకం ప్రయోజనాలను వివరించారు. 70 ఏళ్ళ పై బడిన వృద్ధులు ప్రధాన మంత్రి వయో వందన యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధి టి. రవి మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 గురించి వివరించారు. చట్టం యొక్క కీలక నిబంధనలు వివరించారు. తలిదండ్రుల నుండి ఆస్తులు తీసుకుని అనంతరం తలిదండ్రుల పోషణ పట్టించుకోలేదని పిల్లలపై ఫిర్యాదు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుని రూ.5వేల వరకు జరిమానా, మూడు నెలలు జైలు శిక్ష విదిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్బి ఎస్ నంద్, సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, జిల్లా సెరీకల్చర్ అధికారి కె. అప్పారావు,డిఇఓ పి. బ్రహ్మాజీరావు, జిల్లా పరిశ్రమల అధికారి జి.రవిశంకర్, స్వమా పిడి డాక్టర్. విద్యాసాగర్, జిల్లా పంచాయతీ అధికారి కె.పి. చంద్ర శేఖర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ధీనబంధు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 31 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.ం

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుదర్శన హెూమం





**గాజువాక: పెన్ పవర్, జూలై 31:**జీవీఎంసీ 65వ వార్డు గాజువాక గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు శ్రావణమాసం గురువారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన శ్రీ సుదర్శనుల తిరునక్షత్ర మహెూత్సవ సందర్భంగా ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో సుదర్శన హెూమం అభిషేకం ప్రత్యేక పూజలు వేద పండితులు మంత్రాచోలతో అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూ ధర్మ రక్షణ సమితి అధ్యక్షురాలు కొత్తలంక భువనేశ్వరి శర్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ముఖాన వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయాలలో గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటి అని అన్నారు. స్వామివారికి సుదర్శన హెూమం అభిషేకాలు చేయడం ద్వారా భక్తులకు, గ్రామానికి ఎంతో శుభదాయకమని అన్నారు. వెంకటేశ్వర స్వామి కురిసిన వారికి కోరిన కోర్కెలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు
లాభాల భవాని ప్రసాద్, ఉషారాణి, హిమజ, చిట్టమ్మ, సత్యవతి, నాగమణి, చిన్నమ్ములు, పెంటకోట రాజు, సంతోష్ మరియు భక్తులు పాల్గొన్నారు

# ఉద్ధృతంగా ప్రవహిస్తున్న ఉబ్బెంగుల గెడ్డ - ప్రజల కష్టాలు వర్ణనాతీతం







- గెడ్డ ఉధృతితో పాఠశాలకు వెళ్ళుటకు ఇబ్బంది పడుతున్న మొంజాగూడ విద్యార్థులు.
- అనారోగ్యం పాలైతే ఆసుపత్రికి వెళ్లాలన్న నరకయాతన.
- నిత్యవసర సరుకుల కొరకు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు మండల కేంద్రానికి వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలు కావడి చేయాల్సిందే.
- వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకోలు.
- ఉబెంగుల, దొరగూడ గ్రామస్తులు వి గురుమూర్తి, వీ నిరీక్షణ వి సుబ్బారావు, సురేష్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 31.**ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. వరద ఉధృతికి గిరిజనులు గెడ్డ దాటలేక నాన్న అవస్థలు పడుతున్నారు. గిరి ప్రజలు మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళలన్నా, నిత్యవసర సరుకులకు వెళ్ళలన్నా ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి గెడ్డ దాటల్సిందే. వరద ఉద్ధృతితో తీవ్ర అవస్థలు పడుతున్నామని, వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా గిరి ప్రజలు. వివరాల్లోకెళితే.. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం మారుమూల లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో గల ఉబ్బెంగుల గెడ్డ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తుంది. దీంతో ఉబ్బెంగుల, దొరగూడ గ్రామస్తులతో పాటు మొంజగూడ విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతూ నరకయాతన అనుభవిస్తున్నారు. మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో వెళ్లాలన్న, నిత్యవసర సరుకులు కొరకు వెళ్లాలన్నా గెడ్డ ఈదాల్సిన పరిస్థితి. ద్విచక్ర వాహనాలను కావడి చేసి గెడ్డ దాటిస్తున్నారు. ఆయా గ్రామస్తులకు అనారోగ్యం వస్తే గెడ్డ దాటించడానికి వారు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో బుధవారం ఉబ్బెంగుల, దొరగూడ గ్రామస్తులు వి గురుమూర్తి, వి నిరీక్షణ, బి సుబ్బారావు, లక్ష్మణ్, సురేష్ లు పాత్రికేయులతో మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న తమ గ్రామంలో వంతెన నిర్మాణం చేపట్టలేదని, వర్షాకాలం మొదలైంది అంటే చాలు జల దిగ్బంధంలోనే తమ గ్రామాలు చిక్కుకొని ఉంటున్నాయని అన్నారు. మొంజగూడ గ్రామ విద్యార్థులు గెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో ఉబ్బెంగుల పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గ్రామాల్లో సుమారు 300 మంది నివసిస్తున్నప్పటికి వంతెన సౌకర్యం లేకపోగా తమ గ్రామ ప్రజలు ఆసుపత్రికి వెళ్లాలన్న, మండల కేంద్రానికి వెళ్లాలన్న అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని గెడ్డలో ఈదుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, తమ గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమార్లు గెడ్డలో మూగ జీవాలు కొట్టుకుపోయాయన్నారు. వాగులు గెడ్డలు పొంగి ప్రవహిస్తుండడంతో జనజీవనం స్తంభించి పోయాయన్నారు. వంతెన నిర్మాణం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని, తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టి రహదారి సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## వివాదాలు లేని ఆక్రమిత ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ






- రీసర్వే ప్రక్రియలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల నిర్ధారణపై ప్రత్యేక దృష్టి
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం
- రీసర్వే పనులు సమర్థ వంతంగా పూర్తిచేయాలి
- క్రమబద్ధీకరణకు అర్హులైన వారికి పట్టాలు ఇవ్వండి
- ఆర్.గోవిందరావు, అడిషనల్ డైరెక్టర్ సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 31. :**రెవెన్యూ సంబంధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టాలని సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు సూచించారు. కలెక్టరే ట్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తో కలిసి అందరికీ ఇండ్లు, రీ సర్వే, ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ, పీజీఆర్ఎస్, ఎస్సీ బర్రియల్ గ్రౌండ్స్ , కుల ధృవీకరణ పత్రాల జారీ తదితర అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం వివిధ శాఖల అధికారులతో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూముల రీసర్వేను వేగవంతం చేసేందుకు గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు, డిప్యూటీ తహశీల్దార్లు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. అలాగే రీసర్వే ప్రక్రియలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల నిర్ధారణపై ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. అలాగే 2027 డిసెంబరు నాటికి భూముల రీసర్వే ప్రక్రియ పూర్తికావాలనేది ముఖ్యమంత్రి ఆదేశమని, ఆ లక్ష్యంతో అందరూ పనిచేయాలన్నారు. అలాగే మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థతో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాల న్నారు. సమస్య పరిష్కారం కాకపోతే దానికిగల కారణాలను అర్జీదారునకు క్షుణ్ణంగా వివరిం చాలని కోరారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన సమ స్యల పట్ల అధిక ప్రాధాన్యత కల్పించి పరిష్కారం చేయాలన్నారు.జిల్లాలో ప్రతి పేదవానికి సొంతిల్లు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇళ్లు లేని వారిని గుర్తించి అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వివిధ శాఖల సమన్వయంతో పేదవారి సొంతిం టి కలను నెరవేర్చాలన్నారు. తహశీల్దార్లు తప్పకుండా లే అవుట్ లను పరిశీలించాలని అన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి ఇంటి నిర్మాణం చేపట్టకపోతే వారికి 3 సెంట్లు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా వివాదాలు లేని ఆక్రమిత ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పై ప్రజలలో ఎక్కువగా అవగా హన కల్పించి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. ఆక్రమిత ప్రభుత్వ భూమిలో ఇల్లు తప్పక నిర్మించి ఉండాలని ఆయన అన్నారు. ఇది ప్రజల సంక్షేమ కార్యక్రమమని, దీనివలన ప్రజల ఆస్తుల విలువ పెరుగుతుందని ఆయన చెప్పారు. కుల ధృవీకరణ పత్రం అందరికీ మంజూరు చేయాలని కోరారు. భూ హక్కు పుస్తకాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పాతది తీసుకొని కొత్తది అందించాలని సూచించారు. ఎస్సీ బర్రీయల్ గ్రౌండ్స్ కోసం స్థలాలు పరిశీలిం చి మంజూరు చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ వ్యవస్థ, ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎం.జా హ్నవి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వై. సత్యనారాయణ, కెఆర్సిసి డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, ఆర్డీవో అయేషా, ఏ డి సర్వే గోపాల రాజా, ల్యాండ్స్ సెక్షన్ సూపరింటెండెంట్ రత్నం, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ వాసు నాయుడు, కలెక్టరేట్ ఏవో విజయ కుమార్, మండల తహశీల్దార్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ మరియు క్రిస్టియన్ నాయకులతో ఆత్మీయ సమావేశం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 31 :**విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ముస్లిం మైనారిటీ మరియు క్రిస్టియన్ నాయకులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొ రేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ మస్తాక్ అహ్మద్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా ఏ విధంగా అప్లై చేసుకోవాలో విశాఖలో ఉన్న స్థానిక ముస్లిం మైనారిటీ ప్రజలతో చెప్పడం జరిగింది రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునా యుడు మైనార్టీల పక్షపాతి అని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలకి చేయూత ఇచ్చే విధంగా. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్లు ఇచ్చే విధంగా ముందుకు వచ్చారని. ప్రజలు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కుటుంబ ప్రభుత్వం వచ్చి ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సుపరి పాలన తొలి అడుగు కింద వారు మైనారిటీ సోదరులకు ఈ ఏడాది ప్రభుత్వం వచ్చిన దాంట్లో అటు ముస్లిమ్స్ గాని ఇటు క్రిస్టియన్స్ గాని ఏ విధంగా నారా చంద్రబాబు నాయుడు గారు నేతృతంలో ఉన్న ప్రభుత్వం వల్ల అభివృద్ధికి సంక్షేమం కోసం పాటుపడుతుందో వివరించడం జరిగింది రాబోయే రోజుల్లో ముస్లిం గాని క్రిస్టియన్స్ గాని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అబ్దుల్ చిన్న రెహమాన్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ మ్మద్ జాఫ్రూపల్లాహ్, రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రెటరీ అబ్దుల్లా అనీఫ్, సలీం, విశాఖ పార్లమెం టరీ మైనారిటీస్ అధ్యక్షులు షేక్ రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, విశాఖ పార్ల మెంటరీ క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ ఊరుకుంట డేవిడ్ ,కలిశా, మహమ్మద్ ఇలియాజ్, రఫీ, యాసీన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూర విద్యా డిగ్రీ, పీజీ కోర్సులకు ప్రవేశాలు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 31:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు లోని ఆంధ్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (దూరవిద్యా కేంద్రం) ద్వారా 2025-2026 విద్యా సంవత్సరానికి డిగ్రీ మరియు పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనముచిట్టబ్బాయి ఒక ప్రకటనలో తెలిపారు. దూరవిద్య ద్వారా అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సుల్లో బిఎ, బి.కామ్,బి. ఎస్సి గ్రూపులు ఉన్నాయి. అలాగే పీజీ కోర్సుల్లో ఎంఎ, ఎం.కామ్, ఎం.ఎస్ సి, ఎంసిఏ మరియు ఎంబీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు పూర్తిగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. ఈ విద్యా సంవత్సరానికి ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులు వెంటనే ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించి ప్రవేశం పొందగలరు. దరఖాస్తు చేసుకునే ఆఖరి తేదీ: 15.09.2025.ఇతర వివరాలకు కళాశాల దూర విద్యా కేంద్రాన్ని సంప్రదించవలసిందిగా ప్రిన్సిపల్ సూచించారు. మరింత




సమాచారం కోసం 9441415881 నెంబర్‌కు సంప్రదించవచ్చు.

# సుదీర్ఘకాలం విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ






- ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది
- అధికారులు,ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపండి
- జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 31 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్క రి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ .ఎస్. వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో వివిధ హోదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ డి. లక్ష్మి , స్వచ్ఛంద ఉద్యోగ విరమ ణ పొందుతున్న పర్యవేక్షకులు వై.మంజుల, సీనియర్ అసిస్టెంట్ కె . వసంతలతో పాటు మరో 12 మంది ఉద్యోగులను యుసీడి ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎం సత్యవేణి లతో కలిసి సన్మానిం చారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో జూనియ ర్ అసిస్టెంట్ గా చేరి అంచెలంచెలుగా పదోన్న తులను, అందరి మన్ననలను పొందుతూ నేడు గ్రేడ్ 1 మున్సిపల్ కమిషనర్ స్థాయిలో ఉద్యోగ విరమణ పొందుతున్న డి. లక్ష్మి సేవలను గుర్తించి ప్రభుత్వం నేడు స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా ఆమెకు పదోన్నతిని కల్పించడం అందరికీ ఆనందదాయకంగా ఉన్నప్పటికీ నేడు జీవీఎంసీ నుండి ఉద్యోగ విరమణ పొంది ఆమె వెళ్తున్నందుకు బాధగా ఉందని అదనపు కమిష నర్ ఆమె సేవలను ప్రశంసిస్తూ ఆమె శేష జీవి తాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నా నని తెలిపారు.అలాగే సుదీర్ఘకాలం జీవీఎంసీలో పనిచేసి నేడు సూపరింటెండెంట్ గా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుతున్న వై.మంజుల సేవ లు ఎనలేనివని, ఆమె ఏ విభాగంలో పనిచేసిన చిత్తశుద్ధితో విధులు నిర్వహించే వారని, అలా గే జీవీఎంసీలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ నేడు ఉద్యోగ విరమణ పొందుతు న్న కె.వసంత సేవలు కూడా ఎనలేనివని వారిని అదనపు కమిషనర్ ప్రశంసించారు.

నేడు జీవీఎంసీలో సుదీర్ఘకాలం విధులు నిర్వ హించి ఉద్యోగ విరమణ పొందుతున్న వాచ్మెన్ వై. అప్పారావు,పబ్లిక్ హెల్త్ వర్కర్లు ఎం .రాము, బి .నారాయణరావు, ఎ .శ్రీరాములు, జి లక్ష్మి ,జి వీర్రాజు, ఔట్సోర్సింగ్ పిహెచ్ వర్కర్లుగా జి ,భూ లోకమ్మ, ఎల్ .దుర్గారావు ,ఆర్, రమణమ్మ , పి.రామయ్యమ్మ, పి.అప్పలనరసమ్మ, ,బా ల్యం టీచరు యు .మేనకా దేవి లు ఇకపై సమయా న్ని, ఆరోగ్యం కొరకు వ్యాయామం ,ధ్యానం పై దృష్టి సారించాలని, ఆహార నియమాలు పాటిస్తూ ఆనందంగా కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నానని అదనపు కమిషనర్ తెలిపారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబం కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందు తున్న 15 మంది శేష జీవితాలు ఆనందదాయ కంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

అనంతరం జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక్కరికి తప్పదని ఈరోజు ఉద్యోగ విరమణ పొందుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వారి శేష జీవితం ఆనందంగా గడపాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు.అనంతరం అదనపు కమిషనర్ ఉద్యోగ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించి , పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఉద్యోగుల కు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ ను సుమా రు రూ ఒక కోటి 39క్షలను అందించడం జరుగు చున్నదని ఆయన తెలిపారు

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె .కనకమ హాలక్ష్మి, యుసిడి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి, ఏపీడీలు, అధికారులు , ఉద్యో గులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 31 :** స్థానిక గోపాలపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎల్లపు నాగమణి, సోషల్ స్టడీస్ మరియు మెట్ట సత్యరత్న వనజ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలగా

జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన సందర్భంగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ఇరువురిని దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్లకు నిర్ధారించిన రెవెన్యు లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 31 :**సబ్ రిజిస్ట్రార్ లకు నిర్ధారించిన రెవెన్యు లక్ష్యా లను ఖచ్చితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. గురువారం ఉద యం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రార్ కార్యాలయాల నందు ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. రీసర్వే అయిన గ్రామాల్లో సమస్యాత్మకంగా ఒకరి పేరు మీద ఉన్న ఆస్తి వేరొకరి పేరు మీద నమోదైందని వెంటనే వేరొకరి పేరు మీద రిజిస్ట్రే షన్ చేయడం వంటి సమస్యలపై తరుచూ వినతులు అందుతున్నాయన్నారు. కావున రిజస్ట్రేషన్ సమయంలో ఎటువంటి పొరపా ట్లకు తావుకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎల్ పి ఎమ్ ఆధారంగా రిజస్ట్రేషన్ కు వచ్చిన ప్రతి డాక్యుమెంట్ విషయంలో లింక్ మరియు ఈసి తప్పక చూసి పూర్వ యాజమాన్య హక్కులను రూఢీకరించుకోవాలని ఆదేశిం చారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ విషయంలో ఎక్కడా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమకు నిర్ధారించిన కాలములో స్లాట్ పూర్తి కావాలన్నారు. వివాహ రిజిస్ట్రేషన్ విషయం లో కూడా పబ్లిక్ కు ఫెసిలిటేషన్ డెస్క్ చేయాలని సూచించారు. ప్రభుత్వంకు చెల్లిం చాల్సిన అన్నిరకాల బాకీలను నిర్ణీత సమ యంలో వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించా లన్నారు. ఈ విషయంలో అశ్రద్ధ వహించరాద న్నారు. రాబోయే సమీక్ష నాటికి ఈ విషయంలో పురోగతి కనిపించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ కె.మన్మధ రావు, 10 మంది సబ్ రిజిస్ట్రార్ లు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులను ఆకస్మిత తనిఖీలు.

- ఎమ్మార్వో శేఖర్.వైద్యాధికారి అఖిలాస్.



**గుమ్మలక్ష్మీపురం జూలై 31.పెన్ పవర్.** మండలం లో మెడికల్ షాపులు,ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలను ఎమ్మార్వో శేఖర్ ఆధ్వర్యంలో తాడికొండ పీహెచ్సీ వైద్యుడు అభిలాశ్ గురువారం నాడు ఆకస్మితంగా తనిఖీలు చేపట్టారు.అఖిలాస్ మాట్లాడుతూ.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపడుతున్నామని.మెడికల్ షాపులు,రక్త పరీక్ష కేంద్రాలు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో మేజర్ చికిత్సలు చేయకూడదని నిర్వాహకులను ఆయన హెచ్చరించారు.ఎవరైనా పట్టుబడితే లైసెన్సులు క్యాన్సిల్ చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శివప్రసాద్, ఆర్ఐ శివ పాల్గొన్నారు.

## సకాలం లో అభివృద్ధి పనులు పూర్తి చేయండి.





- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ .

**విశాఖ దక్షిణం పెన్ పవర్ జూలై 31:** ఒప్పందం ప్రకారం నిర్ణియత సమయంలో జీవీఎంసీ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్ల లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం జీవీఎంసీ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలోనే పూర్తి చేయాలని ఆదేశిం చారు. విశాఖ నగరాభివృద్ధికి కాంట్రాక్టర్లు కూడా భాగస్వాములేనని, ప్రతి కాంట్రాక్టర్ వారికి ఇచ్చిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. టెండర్ కాల్ ఫర్ చేసినప్పటి నుండి పనులు పూర్తయ్యే వరకు పనులలో ఎటువంటి జాప్యం ఉండరాదని ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. ప్రతి పని రూల్ బుక్ ప్రకారం పూర్తయ్యే విధంగా ప్రతిరోజు పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయం పరిధిలో రెండు లేదా మూడు వర్కులు ఉంటాయని వాటిని పరిశీలించే బాధ్యత వార్డు ఎమినిటీ కార్యదర్శులను భాగస్వామ్యం చెస్తూ ప్రతిరోజు ఆయా పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పనులు నిర్ణయించక ముందే ఆ పనిలో ఆటంకాలను గుర్తించి అన్నీ సరిపోయిన పిదప టెండర్లను పిలవాలన్నారు. పనులలో సమస్యలు ఉంటే జోనల్ కమిషనర్ లేదా పై అధికారులకు తెలియపరచాలని ఆదేశించారు. పనుల ఆలస్యంపై కార్యనిర్వాహక ఇంజనీర్లను ఆరా తీస్తూ ఇకపై పనులు సకాలంలో పూర్తి అవకపోవడానికి వేరే సాకులను చెప్పరాదని హెచ్చరించారు.ముఖ్యంగా పనులు చేసేటప్పుడే క్వాలిటీ కంట్రోల్ ప్రతినిధులు ఆ పనుల నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పని చేయడంతో పాటు ఆ పని మొత్తం నమోదు చేయాలని ఆదేశించారు. నాణ్యతలో లోపం వలన ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున కాంట్రాక్టర్ వినియోగించే మెటీరియల్ లను తప్పనిసరిగా పరిశీలిం చాలన్నారు.కాంట్రాక్టర్ పనులు పూర్తయిన వెంటనే వరుస క్రమంలో బిల్లులు చెల్లించేందుకు సహకరిస్తానని కమిషనర్ కాంట్రాక్టర్లకు తెలిపారు.అనంతరం కాంట్రాక్టర్స్ అసోసియే షన్ సభ్యులు వారి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎప్పటినుండో వున్న ఈఎండిలును వెంటనే జారీ చేయాలని, అలాగే పనులు చేసిన పిదప బిల్లులు ప్రక్రియకు వచ్చేసరికి బడ్జెట్ లేదని ఆ బిల్లును మరల బిల్లు జనరేట్ అయ్యే వరకు ఆపుతున్నందు వలన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నా యని కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మను వాటిని పరిశీలించాలని ఆదేశించారు.ఈ సమీక్షలో సమావేశం లో పర్యవేక్షక ఇంజనీ ర్లు కెవిఎన్ రవి, పివివి సత్యనారాయణ రాజు, కార్యనిర్వహక ఇంజనీరులు, ఉప కార్య నిర్వహణక ఇంజనీర్లు, జీవీఎంసీ కాంట్రాక్ట్ అసోసియేషన్ సభ్యులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2 న అన్నదాత సుఖీభవ






- పీఎం కిసాన్ నిధులు విడుదల జిల్లాలో 2,31,688 రైతులకు లబ్ది
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి జులై 31:**రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 2వ తేదీ శనివారం నాడు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. అనకాపల్లి కలెక్టరేట్ వీడియో కన్ఫరన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో ఇది ఒకటని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం హామీని నిలబెట్టుకుం టున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల 85 వేల 830 మంది రైతులను అర్హత కలిగిన వారుగా గుర్తించడం జరిగిందని, వీరందరకీ అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 5వేలు, పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం తరపున రూ. 2 వేలు వెరశి రూ. 7 వేలు రైతుల ఖాతాల్లో జమచేయనున్న ట్లు చెప్పారు. ప్రతీ జిల్లా కేంద్రంలో ఆగష్టు 2వ తేదీ శనివారంనాడు ఈ కార్యక్రమం ప్రారంభం కావాలని, అన్ని నియోజక వర్గాల్లోని ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని సీఎం ఆదేశించారు. ప్రతీ సచివాలయం పరిధి లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, రైతుల ఖాతాల్లో నమోదయ్యే వివరాలను తెలియజేస్తూ, వారి నుంచి స్పందనను తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు. ఇందుకు వ్యవసాయ శాఖ నుంచి ఒక ఇన్ చార్జ్ ను నియమించు కోవాలని అన్నారు. అలాగే కరపత్రం ద్వారా రైతుల కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, సేవలను వివరించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు నష్టపోరాదని, వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉందనే భరోసాను ఇవ్వాలని అన్నారు. రైతుకు సరైన గిట్టుబాటు ధరను కల్పిస్తూనే, మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉద్యానవన పంటలను వేసుకునేలా రైతులను ప్రోత్స హించాలన్నారు.కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకాల క్రింద ఈ రోజు వరకు 2,31,688 మంది రైతులు అర్హులుగా గుర్తించడం జరిగిందని, వీరందరికీ ఆగష్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం క్రింద 5000 – పీఎం కిసాన్ పథకం క్రింద 2000, మొదటి విడత గా మొత్తం ఒక్కొక్క రైతుకి 7000 రూపాయల నిధులు రైతుల ఖాతాలో జమకానున్నాయి కలెక్టర్ తెలిపారు

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె సత్యన్నారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ బలోపేతనికి పంచాయతీ కమిటీ కృషి చేయాలి

- బాబు ష్యూరిటి - మోసం గ్యారంటీ కార్యక్రమం.
- పలు పంచాయతీ పరిధిలో ఎన్నికలు నిర్వహణ.
- వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, వైసిపి శ్రేణులు.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 31.**వైసిపి పార్టీ బలోపేతానికి పంచాయతీ కమిటీలు కృషి చేయాలని వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. మండలంలో గల బుంగాపుట్టు, బరడ, వనుగుమ్మ, రంగాబయలు, దోడి పుట్టు, కరిముఖిపుట్టు, సుజనకోట, లక్ష్మీపురం పంచాయితీల పరిధిలో వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అరుకు నియోజకవర్గం శాసనసభ్యులు రేగం మత్స్య లింగం ఆదేశాలతో వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ ఎన్నికలు, బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఆయా పంచాయితీలలో పంచాయితీ కమిటీని ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని, ఎటువంటి గొడవలకు తావు లేకుండా సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. బుంగాపుట్టు పంచాయతీ వైసిపి అధ్యక్షునిగా జరెల సుఖదేవ్, కార్యదర్శి అల్లంగి సుక్కు, బరడ పంచాయతీ వైసిపి అధ్యక్షుడు కోడా విక్రమ్, కార్యదర్శి కోడగురు, దొడిపుట్టు పంచాయితీ వైసిపి అధ్యక్షుడు పాంగి రాజు, కార్యదర్శి సొమ్ర, కరిముఖిపుట్టు వైసీపీ అధ్యక్షుడు పాంగి ఆనందరావు, కార్యదర్శి గెమ్మెలి వసంతరావు, సుజనకోట పంచాయితీ అధ్యక్షుడు సిరగం గంగరాజు, కార్యదర్శి గంపరాయి బాబురావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన వెల్లడించారు. పంచాయతీ పరిధి గ్రామాలలో వైయస్ఆర్సీపీ పార్టీ బలోపేతానికి పంచాయతీ కమిటీ పనిచేయాలని, బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంతో ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ వారి పరిపాలన ఏవిధంగా ఉందో ప్రజలకు తెలియజేసే విధంగా కమిటి సభ్యులు పనిచేయలని సూచించమన్నారు. బూటకపు హామీలు ఇచ్చి నేటి వరకు హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుండడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. సుపరిపాలన, బంగారు భవిష్యత్తు అంటూ ప్రజలకు చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని, అవన్నీ నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. గురువారం జరిగిన వైసిపి పంచాయతీ కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న వైసీపీ సీనియర్ నేత వివిఎన్ మూర్తిను వైసిపి నాయకులు దుశ్శలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ శిరగం భాగ్యవతి, వైఎస్ఆర్సిపి నేతలు జె వి వి ఎన్ మూర్తి, జయదేవ్ సన్యాసిరావు తిరుపతి రావు ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయితీ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటోనగర్ ప్రాంతంలో దుమ్ము, ధూళి రేగకుండా





- యజమానులు, అధికారులు సంయుక్త చర్యలు
- పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు పూర్తి సహకారం
- డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- పేదరిక నిర్మూలనలో భాగంగా పారిశ్రామికవేత్తలంతా పీ-4లో చేరాలని విజ్ఞప్తి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్టణం, జూలై 31 :**పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ విభాగాల అధికారు లతో కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జరిగిన డీఐఈపీసీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ అండ్ ప్రమోషన్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యం గా పారిశ్రామిక వాడల్లో అవస్థాపనా సౌకర్యాలు కల్పించటంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఏపీఐఐసీ ద్వారా కేటాయించిన భూముల్లో నిర్ణీత సమయంలో సదరు నిర్వాహ కులు పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐలా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు స్పందించిన కలెక్టర్ ఆటోనగర్, ఐటీ హిల్స్ ప్రాంతంలో ప్రత్యేక బస్ స్టాప్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆటోనగర్ ప్రాంతంలో దుమ్ము, ధూళి రేగకుండా యజమా నులు, అధికారులు సంయుక్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అప్రోచ్ రోడ్లు వేయాలని, ఇతర మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఐలా పరిధిలో సోలార్ యూనిట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వడ్లపూడి వద్ద ఆర్వోబీకి సంబంధించిన పనులను పూర్తి చేయాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని, తూనికలు కొలతలు శాఖ అధికారులు వే బ్రిడ్జిలను తనిఖీ చేయాలని చెప్పారు. విశ్వకర్మ యోజన ద్వారా అర్హులకు ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులో మరింత చొరవ చూపాలని, ఆశాజనక ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. ప్రయివేటు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు తుది చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే వీఎంఆర్డీఏ ప్రచురించిన 2041 మాస్టర్ ప్రణాళికను ఒకసారి పరిశీలించి పారిశ్రామిక వేత్తలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏమైనా సలహాలు, సూచనలు అందించవచ్చని, ఆయా పరిశ్రా మికవాడల్లో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.పీ-4లో చేరటం ద్వారా పేదరిక నిర్మూలనకు సహక రించండి పారిశ్రామికవేత్తలంతా ప్రభుత్వం సంకల్పించిన పీ-4లో చేరాలని, పేదరిక నిర్మూలనతో తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దిగువ స్థాయిలో ఉన్న వారిని ఉత్తమ స్థాయికి తీసుకొచ్చేందుకు తోడ్పాటు అందించాలని, ఒక్కో ఇండస్ట్రీ కనీసం 50 కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. పీ-4 అమలు, దత్తత విషయంలో ఎవరిపైనా ఎలాంటి ఒత్తిడీ ఉండదని, ఇదంతా పూర్తిగా స్వచ్ఛంద కార్యక్రమమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఇతర రూపాల్లో కూడా సహాయం అందించవచ్చని పేర్కొన్నారు. చదువు, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ కల్పన, ఉత్తమ భవిష్యత్తుకు విలువైన సలహాలు, సూచనల రూపంలో కూడా సహకారం అందించవచ్చని వివరించారు. ఈ క్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు వివిధ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఐటీ హిల్స్ లో అప్రోచ్ రోడ్లు, పేవ్మెంట్ పై సైకిల్ ట్రాక్ వేయాలని కోరారు. సేల్స్ టేక్స్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని విన్నవించుకున్నారు. లారీల ద్వారా రోడ్లపై నిర్మాణ సామాగ్రి వేస్తున్నారని చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదులిచ్చారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేశ్ కుమార్, ఏపీఐఐసీ జెడ్ఎం సింహాచలం, పీసీబీ ఈఈ ముకుందరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పలువురు పారిశ్రామికవే త్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యంగా "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్







విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం జులై 31 :**నేరాలను నియంత్రించి, ప్రజల భద్రత, రక్షణ కల్పించుటలో భాగంగా ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలోని దారపర్తి, బొడ్డవర పంచాయతీల్లోని గిరిజన గ్రామాల్లో 'కార్టన్ అండ్ సెర్చ్' ఆపరేషను జూలై 31న నిర్వహించినట్లుగా
జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎటువంటి నాటు సారా, గంజాయి లభించలేదన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - నేరాలను నియంత్రిం చుటే లక్ష్యంగా ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలోని దారపర్తి పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాలైన మునుపురాయి, రాయపాలెం,చప్పనిగెడ్డ, పల్లపు దుంగాడ, రంగవ లస, పాతశెనగపాడు, కొత్త సెనగపాడు, దబ్బగుంట గ్రామాల్లోను మూల బొడ్డవర పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం, బొడ్డపాడు, చిలకపాడు, చిట్టెంపాడు, గుణపాడు గ్రామాల్లో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడిన పోలీసులు 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషను నిర్వహించా రన్నారు. ఈ బృందాలకు ఎస్.కోట సిఐ వి.నా రాయణ మూర్తి, కొత్తవలస సిఐ షణ్ముఖరావు, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు నాయకత్వం వహించారన్నారు. ఈ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషనుకు ముందు ఆపరేషను యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని, ఆపరేషనులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయా గ్రామాల్లోని
ప్రజలతో వ్యవహరించాల్సిన తీరు ను గురించి ముందుగా డిఎస్పీ ఎం.శ్రీనివాస రావు వివరించి, దిశా నిర్దేశం చేసారన్నారు. ఈ ఆపరేషనులో 16మంది ఎస్ఐలు, 85 మంది పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి, వారికి నిర్దేశించిన గిరిజన గ్రామానికి చేరుకొని, ఇండ్లు, బహిరంగ ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారన్నారు. అనుమానిత వ్యక్తులు
పారిపోయేందుకు అవకాశం ఉన్న మార్గాలను ముందుగా గుర్తించి, ఆయా మార్గాలను పోలీసు బృందాలతో ముందుగానే దిగ్బంధనం చేసామ న్నారు. గ్రామాల్లో మకాం వేసిన అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసామ న్నారు. అనంతరం, గ్రామస్థులతో సమావేశమై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ వద్దని, గంజాయి అక్రమ రవాణ, విక్రయాలు, వినియో గంకు దూరంగా ఉండాలన్నారు. లైసెన్సులు లేకుండా ఆయుధాలు కలిగి ఉండడం చట్టరీ త్యా నేరమని, ఎవరి వద్దనైనా అనుమతులు లేకుండా ఆయుధాలు లభిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించి నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ లో విజయ నగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్.కోట సిఐ వి.నారాయణమూర్తి, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, కొత్తవలస సిఐ షణ్ముఖ రావు, 16మంది ఎస్ ఐలు, 85మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ఆర్సీపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జ్

ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి వద్ద పోలీసుల ఓవరాక్షన్

నిరసనగా రోడ్డుపై బైఠాయించిన ప్రసన్న కుమార్ రెడ్డి

పోలీసులకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ శ్రేణుల నినాదాలు

**నెల్లూరు: పెన్ పవర్ జూలై 31** వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా పోలీసులు ఓవరాక్షన్ చేశారు. మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి వద్ద వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, ప్రజలపై పోలీసుల లాఠీఛార్జ్ చేశారు. మహిళలు, వృద్ధులపైనా కూడా పోలీసులు దౌర్జన్యం చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ ప్రసన్నకుమార్రెడ్డి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. పోలీసుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ శ్రేణుల నినాదాలు చేశారు. పోలీస్ జులుం నశించాలంటూ వైయస్ఆర్సీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. మా కార్యకర్తలను అన్యాయంగా కొట్టారని ప్రసన్నకుమార్రెడ్డి ఫైర్ అయ్యారు. స్వచ్ఛందంగా ప్రజలు తరలివస్తుంటే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. జనం రాకుండా రోడ్లు తవ్వడం, బారికేడ్స్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. వైయస్ జగన్ అభిమానులను ఎవరూ ఆపలేరని ఆయన హెచ్చరించారు.



# మంచి కార్యక్రమాల వల్లనే స్థిరమైన స్థానం

- ప్రభుత్వ ఉద్యోగులు అందించే విశిష్ట సేవలతోని గుర్తింపు
- ఉద్యోగ విరమణ తప్పనిసరి.
- ఐసిడిఎస్ పిడి ఝాన్సీరామ్
- ఎంపీపీ కోరాబు అనూష దేవి,
- జడ్పిటిసి పోతురాజు బాలయ్య






**చింతపల్లి పెన్ పవర్ జూలై 31 :**మండల పరిషత్ సమావేశ మందిరంలోపదవీ విరమణ పొందిన ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ ఎం రామలక్ష్మికి ఘన సన్మానకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ప్రభుత్వ ఉద్యోగులు వారు ప్రజలకు విశిష్ట సేవలతోని మంచి గుర్తింపు కీర్తి లభిస్తుందని ఐసిడిఎస్ పిడి ఝాన్సీరామ్ ఎంపీపీ కోరాబు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో ఉద్యోగం పొందడం ఎంత ప్రాముఖ్యమైన విషయమో, అలాగే పదవీ విరమణ పొందడం కూడా అంతే ప్రాముఖ్యతను సంతరించుకుంటుందన్నారు. ప్రతి వ్యక్తి పదవీ విరమణ చేయవలసిన అవసరం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. పదవీ విరమణ గావిస్తున్న రామలక్ష్మి తొలుత ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాన్ని పొంది, ఇదే ప్రాంతంలో పదవీ విరమణ పొందడం అనేది గొప్ప సంతోషదాయకమైన విషయమన్నారు . ఇటువంటి అవకాశాలు ఏ ఒక్కరికి దక్కవని అన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి ఆమె గిరిజన ప్రాంతంలో చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఝాన్సీరామ్, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, సిడిపిఓ శ్రీదేవి, సర్పంచ్ దూరియా పుష్పలత, సూపర్వైజర్లు జయ భారతి ,సౌజన్య, గౌరీ ,లక్ష్మి, తులసి, సీనియర్ అసిస్టెంట్ శర్మ అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# గజపతినగరంలో జనసేనకు షాక్

**విజయనగరం జిల్లా: పెన్ పవర్ జూలై 31** గజపతినగరం నియోజకవర్గం లో జనసేన పార్టీకి పెద్ద షాక్ తగిలింది. గజపతినగరం నియోజకవర్గం దత్తీరాజేరు మండలం పెదకాద గ్రామంలో జనసేన పార్టీ కి చెందిన నాయకులు వైయస్ఆర్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కూటమి ప్రభుత్వ సిద్ధాంతాలు నచ్చక, దత్తీ రాజేరు మండలంలో జనసేన పార్టీ కి తగిన ప్రాధాన్యత లేకపోవడం పార్టీకి రాజీనామా చేశారు..పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేసామని,,కూటమి ప్రభుత్వం వచ్చాక గుర్తింపు లేదని తెలిపారు. జనసేన మండల సీనియర్ నాయకులు సామిరెడ్డి లక్ష్మణ ఆధ్వర్యంలో 35 కుటుంబాలు మాజీ శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య సమక్షంలో ,వారి ఇంటి వద్ద వైయస్ఆర్సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పెదకాద మాజీ ఉపసర్పంచ్ మత్స్య వెంకన్న,మాజీ వార్డు సభ్యులు సామిరెడ్డి తవిటీ నాయుడు, వైకుంఠం శ్రీరామ్, మాజీ చైర్మన్ సామిరెడ్డి కుర్మినాయుడు తదితరులు పార్టీలో చేరారు.

# ఆన్ లైన్ నామినేషన్లకు అనుమతించాలి

ఎన్నికల కమిషనర్కు వైయస్ఆర్సీపీ నేతల బృందం వినతి

**విజయవాడ: పెన్ పవర్ జూలై 31** ఆగస్టు 10వ జరగబోయే స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు ఆన్లైన్ నామినేషన్లు అనుమతించాలని వైయస్ఆర్సీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కోరారు. వచ్చే నెలలో జరుగబోయే ఉప ఎన్నికు సంబంధించి వైయస్ఆర్సీపీ నేతల బృందం.. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసింది. రాష్ట్ర ఈసీని కలిసిన వైయస్ఆర్సీపీ నేతల్లో గడికోట శ్రీకాంత్రెడ్డి, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్లు ఉన్నారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఉప ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలని ఈసీకి వినతిపత్రం సమర్పించారు. ఈసీని కిలిసిన అనంతరం గడికోట శ్రీకాంత్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ' కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. ప్రతిపక్ష నేతల పర్యటనలను అడ్డుకుంటున్నారు. ముళ్ల కంచెలు, బారికేడ్లు పెట్టి అడ్డుకుంటున్నారు.
తిరుపతి,తిరువూరు,కుప్పం వంటి మున్సిపల్ బై ఎలక్షన్స్ లో దుర్మార్గంగా వ్యవహరించారు. ఆగస్ట్ 10న జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలి. ఎన్నికలకు పటిష్టమైన భద్రత కల్పించాలి. సిసి కెమెరాల నిఘా మధ్య ఎన్నికలు జరిపించాలి. నామినేషన్లు వేయకుండా టిడిపి నేతలు బెదిరిస్తున్నారు. ఆన్ లైన్ నామినేషన్లకు అనుమతించాలని కోరాం' అని ఆయన స్పష్టం చేశారు.